
ఈ తరం
మనుషులతో
అతనికి
ఎదురైన
అనుభవం!

# ఎదిగిన మనుషులు

యం. నిర్మల
కథ

హైదరాబాదు అనగానే మా శివరావు బాబాయి గుర్తు వస్తారు. నాకు ప్రమోషన్ ఇచ్చి హైద్రాబాదు వేశారు. సంవత్సరం మధ్యలో వచ్చింది కాబట్టి సంసారం మొత్తం తీసుకువెళ్లే అవకాశం లేదు. ముందుగా నేను ఒక్కడినీ వెళ్లి చేరిన తరువాత పిల్లల పరీక్షలు అయినాకనే వాళ్లందరినీ తీసుకువెళ్లాలని నా ఉద్దేశం. ఇంతకీ హైదరాబాదులో నేనెక్కడ వుండాలా అని ఆలోచిస్తుంటే శివరావు బాబాయి గుర్తు వచ్చాడు. శివరావు బాబాయి, మా నాన్న అన్నదమ్ముల పిల్లలు. స్వంత బాబాయి కాకపోయినా ఒకే ఊళ్లో పక్క పక్క ఇళ్లు కావడంతో మా మధ్య అనుబంధాలు, ఆప్యాయతలు ఎక్కువే. అయితే బాబాయి హైదరాబాదులో స్థిరపడి పాతికేళ్లు పైనే అయింది. అంతకుముందు మా ఊళ్లో వున్నప్పుడు మాతో బాగా చనువుగా వుండేవాడు. ఆయనంటే మా చుట్టాలందరికీ ఇష్టమే. ఎందుకంటే అందరితోనూ చనువుగా మాట్లాడేవాడు. ఎవరికి ఏ సహాయం కావలసినా చేసేవాడు. ఆయన వాళ్ల నాన్న ఇష్టానికి వ్యతిరేకంగా తనకిష్టమైన అమ్మాయిని పెళ్లిచేసుకున్నాడు. అయిన వాళ్లమ్మాయే అయినా కానీ కట్నం రాని సంబంధమని మా బాబాయి ఒప్పుకోలేదు. పెళ్లి చేసుకుని తన వాటా ఆస్తి అమ్మేసి హైదరాబాదులో వ్యాపారం మొదలుపెట్టాడు. ఆయన అదృష్టమేమోకానీ ఆయన పట్టిందల్లా బంగారమైంది. ఆదర్శభావాలు కల వ్యక్తిగా ఆయనంటే నాకో ప్రత్యేకమైన అభిమానం. మొన్న ఆమధ్య ఓసారి ఏదో పనిమీద హైదరాబాద్ వెళ్లి ఆయన్ని కలిశాను. చాలా ఆప్యాయంగా పలకరించాడు. అయితే అన్నీ వున్నా బాబాయికి పిల్లల్లేరనే బాధకూడా వుంది. ఎందరో డాక్టర్లని సంప్రదించినా ఫలితం లేకపోయింది. వాళ్ల వదినగారబ్బాయి సుబ్రహ్మణ్యాన్ని చేరదీసి పెంచి



పెళ్లిచేశారు. ఆయన వ్యాపారాల్లో సుబ్రమణ్యమే చేదోడువాదోడుగా వుంటున్నాడని నాకు తెలుసు. అటువంటి బాబాయి నాకేదైనా ఇల్లు వాకిలి చూపించకపోడు అనే ధైర్యం తనకుంది. ముందుగా నేనొక్కడినీ వుండడానికి ఓ నీడ వుంది. ధైర్యంగా హైదరాబాదు ప్రయాణమయ్యాను.

''ఓరినీ! ఎన్నాళ్లైందిరా నిన్నుచూసి. ఏడాది పైనే అయిందనుకుంటాను. అంతా కులాసాయేనా!

ఇంతకీ విశేషాలేమిటి! ఏం పనిమీద వచ్చావు?'' ప్రశ్నల వర్షం కురిపించాడు బాబాయి నన్ను చూడగానే. ''ఆ శారదా! బాబాయికి మంచినీళ్లు తీసుకురామ్మా!'' అంటూ ఆజ్ఞలుకూడా జారీ చేశాడు.

మంచినీళ్లు తాగి స్థిమితపడి అసలు విషయం చెప్పాను.

''అయితే ఈ ఊరికి వచ్చేశావన్నమాట. ప్రస్తుతానికి ఇక్కడే వుండు. తర్వాత ఆలోచిద్దాము. నాకు అర్జంటు పని వుంది. బయటకు వెడుతున్నాను. నువ్వు స్నానం అదీ చేసి విశ్రాంతి తీసుకో, రాత్రికి మాట్లాడుదాము'' అంటూనే హడావిడిగా వెళ్లిపోయాడు.

నిజమే! బాబాయికి ఎన్ని వ్యాపారాలు. ఎన్ని వ్యవహారాలో. ఈ ఊళ్లో ఆయనకి చాలా పెద్ద పేరే వుంది. రాజకీయాల్లో చేరలేదన్నమాటేకానీ, సంఘసేవా కార్యక్రమాలలోగానీ, సాహిత్య సభల్లోకానీ ఆయనపాత్ర లేకుండా వుండదు. అయితే బాబాయి వాళ్లింటో వాతావరణం నాకాశ్చర్యంగా వుంది. బాబాయికి లెక్కలేనన్ని వ్యాపకాలు. ఆయనకసలు తీరుబడి వుండదు. పిన్ని ఆరోగ్యం అంత మంచిది కాకపోవడంతో ఇంట్లో పనిమనుషులతోపాటు వంటమనిషి తప్పనిసరైంది. సుబ్రహ్మణ్యం కుటుంబంకూడా బాబాయి వాళ్లతోనే వుంటుంది. శారద సుబ్రహ్మణ్యం కూతురు. పదో తరగతి చదువుతోంది. వాడికి ఒక్కతే కూతురు. కొడుకులు లేరు. అతడి భార్య సావిత్రి. వీళ్లు కాక పనిమీద హైదరాబాదు వచ్చి వీళ్లింటికి వచ్చేపోయేవాళ్లు. ఏరోజూ నలుగురైదుగురు అదనపు వ్యక్తులు భోజనానికి తప్పనిసరి. పై వ్యవహారాలు చూడడం, బాబాయికోసం వచ్చేవాళ్లకి సమాధానాలు చెప్పడం, ఫోను మాట్లాడడంతో పిన్నికి సరిపోతుంది. మిగతా పనులు చూడడానికి సుబ్రహ్మణ్యం భార్య సావిత్రి, వంటావిడ, పనిమనుషులు ఇద్దరు. మొత్తంమీద ఆ ఇల్లు ఓ సంస్థానంలా వుంటుంది. అంత ఇంట్లో నేనోగదిలో బిక్కుబిక్కుమంటూ కాలక్షేపం చేస్తున్నాను. ఎప్పుడైనా శారదే పలకరిస్తుంటుంది. ఆ పిల్లకూడా విచిత్రంగ వుంటుంది. వయసుకు మించి ఎదిగింది. మంచి పోషణ వుండడమే కారణమేమో. చాలా బొద్దుగా వుంటుంది. ఎంతసేపూ నాయనమ్మ, తాతయ్యలతోనేగడుపుతుంది. తన వయసు పిల్లలతో కలిసి మెలిసి తిరగడంకానీ, తన క్లాసు పిల్లలతో స్నేహం చేసినట్లుగానీ కనపడదు. అసలు తన స్నేహితులెవరూ ఇంటకి రాగా నేనుచూడలేదు. బాబాయికి ఆ పిల్లంటే పంచప్రాణాలు. తన కాల్లో ముల్లుగుచ్చుకున్నా విలవిలలాడిపోతాడు. అది కోరిందంటే కొండమీది కోతినైనా తీసుకురావలసిందే. అదీ ఆ ఇంటి పరిస్థితి. ఆ ఇంట్లో నాకు నచ్చిన అంశమల్లా వీధివైపు క్రమబద్ధంగా పెంచిన పచ్చిక, చక్కటి పూలమొక్కలు. కాలక్షేపానికి టీవీ చూసినా సాయంత్రాలప్పుడు చక్కగా పచ్చికమీద కూర్చుని ఆ పూలమొక్కలవంక చూస్తుండడం నాకొక అలవాటయింది. అదొక అద్భుతమైన అనుభవం.

అసలు బాబాయి వాళ్లింట్లోనే ఓ అవుట్‌హౌసలాంటిది వుంది. ప్రస్తుతం అది ఖాళీగానే వుంది. అందులోనే కాపురం పెట్టమని కూడా బాబాయి సలహా ఇచ్చాడు. ఇదీ బాగానే వుంది అనుకున్నాను. ఆఫీసుకి బాగా దూరమైనా, ఇంత మంచి వాతావరణం వున్న ఇల్లు ఎక్కడ దొరుకుతుంది. పైకి మొహమాట పడ్డా, లోపల్లోపల నా అదృష్టానికి సంతోషించాను. ఇంత మంచి బాబాయిలో నాకర్థంకానిదీ, నచ్చనిదీ ఒకటే విషయం. ప్రతి విషయంలోనూ తన అభిప్రాయమే సరైనదంటాడు. తను చెప్పిందే రైటంటాడు.

ఎదుటివాడికి జవాబు చెప్పే అవకాశం ఇవ్వడు. ఇది మాత్రం నాకు కొంచెం ఇబ్బందికరంగానే వుంది. అయినా ఆయన చెప్పినదానికి ఎదురుచెప్పడం నేను చూడలేదు. తనకు తోచింది చెప్పడమే ఆయన అలవాటు. అది ఎదుటివాడు విని తీరవలసిందే. ఒక విధంగా అది ఆయన అహాన్ని తృప్తిపరుస్తుందనుకుంటాను.

ఆరోజు శారద పుట్టినరోజు. చక్కగా తలంటు పోసుకుని పట్టులంగా ఓణీ వేసుకుంది. ఒంటినిండా ఆభరణాలు పెట్టుకుంది. సాక్షాత్తు లక్ష్మీ స్వరూపంలా వున్న ఆ అలంకరణ ఆమెకు నప్పినట్లుగా లేదు. చిన్నపిల్లకి మామూలు స్కూలు డ్రస్సుల్లో ఎంతో హాయిగా వుండేది. అసలే బొద్దుగా వుంటుందేమో ఈ పరికిణీ ఓణీలో మరీ పెద్దగా కనిపిస్తోంది. వయసుమీరిన దానిలా అనిపిస్తోంది.

సాయంత్రం పార్టీకి చేసిన ఏర్పాట్లు చూసి నాకు మతి పోయింది. చాలామందినే పిలిచారు. ఈ పూట ఏకంగా పట్టుచీరే కట్టుకుంది. వచ్చినవాళ్లందరూ శుభాకాంక్షలు చెప్పి, కానుకలిస్తున్నారు. అందరూ హాయిగా, సరదాగా వున్నారు. అక్కడ నేను ఒక్కడినే వేరుగా వున్నట్లనిపించింది. అంతమందిలో వున్నా ఒంటరిగా ఉన్నట్లనిపించింది. ఇంతలో భుజాన కెమెరాతో హడావిడి చేస్తున్న కుర్రాడు నన్నాకర్షించాడు. శారదనీ, ఆ వయసు ఆడపిల్లలనీ వివిధ భంగిమలలో ఫోటోలు తీస్తూ క్షణం తీరిక లేకుండా తిరిగేస్తున్నాడు. ఇంతవరకూ ఇతనిని చూసినగుర్తులేదు. ఫోటోగ్రాఫరులాగా కనబడలేదు. ఇంట్లో మనిషిలాగే వున్నాడు. ఇంతలో మరో వ్యక్తితో కలిసి బాబాయి నా ప్రక్కన కుర్చీలో కూర్చున్నాడు. వాళ్లిద్దరి మాటలూ అప్రయత్నంగానే నా చెవిలో పడ్డాయి. వాటి సారాంశం ఏమిటంటే ఆ కుర్రాడు శారదకి కాబోయే భర్త. నా తల గిర్రున తిరిగింది. ముక్కుపచ్చలారని ఆ పసిదానికి అప్పుడే పెళ్ళా! ప్రభుత్వం పద్దెనిమిదేళ్లు దాటకుండా ఆడపిల్లకి పెళ్లి చెయ్యొద్దని అలా ఘోషిస్తుంటే ఈ పిల్లకి పెళ్లి చెయ్యాలని బాబాయి ఎలా అనుకుంటున్నాడో! అంత ఉన్నతంగా ఆలోచించే బాబాయి ఇలా ఎలా చెపుతున్నాడు. బహుశా ముందుగా నిర్ణయించి వుంటారు. చదువు పూర్తి అయినాక పెళ్లి చేస్తారేమో! సమాధానపడ్డాను. ఈ విషయం తెలిసిన తర్వాత, శారదనీ, ఆ పిల్లాడినీ కలిపి పరికించి చూస్తున్నాను. ఎందుకో నాకు అసంతృప్తిగా అనిపించింది.

## మర్చిపోయా

''నేను మీటర్ వెయ్యడం మర్చిపోయా. మిమ్మల్ని ఎన్ని డబ్బులడగాలో అర్థంకావడంలేదు'' అన్నాడు ఆటోవాలా.

''ఏం ఫరవాలేదు. నేను పర్స్ తేవడం మర్చిపోయాను కాబట్టి నీకు డబ్బులు ఎలాగూ చెల్లించలేను'' అన్నాడు సురేష్.

-పి.వి. మురళీకృష్ణ



నా ఆలోచనల్లో నేను వుండగానే అతను ఏదో జోక్‌చేశాడు. శారద తలవంచుకుని సిగ్గుపడుతోంది. ఆ పసిదానికి సిగ్గుతెరలు అసలు అతికినట్లుగా లేవు. అందరూ అతి సహజమైన విషయంగా భావిస్తున్నప్పటికీ నా మనసు మాత్రం సమాధానపడడంలేదు. అసలైనా నాకెందుకీ బాధ? ఆ పిల్ల తల్లిదండ్రులకి గానీ, తాతకిగానీ లేని బాధ నాకే ఎందుకు కలగాలి. నా ఆలోచనలే వేరుగా వున్నాయా! ఏమో! ఏది ఏమైనా సుబ్రహ్మణ్యంతో ఈ విషయం మాట్లాడాలని గట్టిగా తీర్మానించుకున్నాను. అయితే పదిహేను రోజులవరకు నాకా అవకాశం దొరకలేదు. బాబాయి ఊళ్లో లేకపోవడంతో అతనే అన్ని వ్యవహారాలు చూసుకోవలసి రావడంతో భోజనానికి కూడా ఇంటికి రావడంలేదు. రాత్రి ఏదో వేళకి వచ్చేవాడితో మాట్లాడే అవకాశం దొరకలేదు. పుట్టినరోజు వేడుకకి వచ్చిన పిల్లవాడు మళ్లీ తిరిగి వెళ్లలేదు. ఇక్కడే వుండిపోయాడు. మరి ఆ ఉద్యోగం ఏమైందో.

హాల్లో కూర్చుని టీవీ చూస్తున్నాను. ఆ కుర్రాడుకూడా వచ్చి కూర్చున్నాడు. నేనే పలకరించాను. అతడి పేరు కృష్ణప్రసాద్ అట. ''బాబూ ఎన్నాళ్లు సెలవుపెట్టావు?'' అడిగాను.

అతను తేలికగా నవ్వి ''సెలవుపెట్టలేదు మామయ్యగారూ! అదేమంత పెద్ద ఉద్యోగం కాదు. ఏదో ఖాళీగా వుండడమెందుకని చేరాను. ఇక ఎలాగూ వేసవి సెలవుల్లో పెళ్లి అయితే ఇక్కడే వుండాలికదా! అందుకని ఇక్కడే ఏదైనా ఉద్యోగం చూసుకుందువుగాని అన్నారు తాతయ్యగారు. అందుకే ఆ ఉద్యోగం మానేసి వచ్చేశాను. అదీ ప్రైవేట్‌దేకదా! అంతగా ఏదీ దొరకకపోతే తాతయ్యగారికి సాయం చేస్తాను. పని నేర్చుకుంటూ ముందు ముందు ఉపయోగపడుతుంది.

ఓరి నీ అసాధ్యం కూలా! అప్పుడే అల్లుడు అయిపోయినట్లు ఎంతదూరం వెళ్లిపోయాడో! బాబాయి ఆస్తికి వారసుడిని అనుకుంటున్నాడు కాబోలు. అసలు సంఘంలో నతకంటూ ఓ స్థానం వుండాలని ఎందుకనుకోడు. తన స్వశక్తి మీద ఆధారపడి పైకి వద్దామనుమన్న ఆలోచన లేదేం. ఇలాటివాడు శారదని ఏం పోషిస్తాడు. ఏం సుఖపెడతాడు. నాకెందుకో పుట్టెడు దిగులేసింది. శారదకి అన్యాయం జరిగిపోతుంటే చూస్తూ ఎలా ఊరుకోవడం? ఎలాగైనా ఈ పెళ్లి ఆపాలని చాలా పట్టుదలగా వుంది.

అదృష్టవశాత్తు ఆ రాత్రే సుబ్రహ్మణ్యం దొరికాడు. మెల్లిగా వాడి పక్కన చేరాను. ఇద్దరం కలిసే భోజనం చేశాము. వరండాలో కూర్చున్నప్పుడు మెల్లిగా శారద పెళ్లిసంగతి ఎత్తాను.

''శారదకి ప్రసాద్ తగినవాడేనంటావా సుబ్రహ్మణ్యం? నాకెందుకో పిల్లకి అప్పుడే పెళ్లిచెయ్యడం అంత మంచిది కాదనిపిస్తోంది. మరి నీ ఉద్దేశం ఏమిటి?''

''భలేవాడివిరా! అసలా ఆలోచన నీకెందుకొచ్చింది. ఎప్పటికైనా పెళ్లి చేయవలసిందేకదా! అయినా ప్రసాద్‌కి ఏం తక్కువ. చదువుంది. మనిషి మంచివాడే. ఇక ఆస్తి పాస్తులంటావా? శారదనిచ్చి చేసిన తర్వాత బాబాయి వాడి మంచి చెడ్డలు చూడకపోడు. ఆయన నిర్ణయించిన తర్వాత మనం చేసేదేముంది?'' చాలా మామూలుగా మాట్లాడాడు. ఛీఛీ వీడు కన్నతండ్రేనా! తన కూతురి పెళ్లి ఎప్పుడు ఎవరితో చెయ్యాలో నిర్ణయించలేని వీడూ ఒక మనిషేనా! వాడిలోని బానిసని చూస్తే నాకు అసహ్యమేసింది.

''అదేమిటి! నీ కూతురి పెళ్లిలో నీ ప్రమేయం ఏమీ వుండదా?''

బాబాయికి ఆమాత్రం మంచి చెడ్డలు

తెలియనా?

అదేమిటో మొదటినుండి ఆయన ఏం చేసినా కాదనే అలవాటులేకుండా పోయింది. ఇప్పుడు కొత్తగా ఏం చెపుతాను. కాకపోయినా పిల్లవాడిలో నాకేమీ లోపం కనిపించడంలేదు. పైగా రేపు పెళ్లయినాక పిల్ల మన కళ్లముందే వుంటుంది'' నిశ్చింతగా చెబుతున్న వాడితో వాదించి ప్రయోజనం లేదు. బాబాయికి నచ్చచెప్పాలంటే అసలువాళ్ల సహకారం, అంగీకారం వుండాలి. వీడితో చెప్పి ప్రయోజనం లేదు. వీడు తన బాధ్యతని బాబాయిమీద నెట్టేసి అనిశ్చింతగా బతికేస్తున్నాడు. మొదటినుండి అలా అలవాటయిపోయింది. ఇందులో బాబాయిమీద భక్తికంటే బాధ్యత పట్టించుకోని తనమే ఎక్కువగా కనిపించింది నాకు. ఇక సావిత్రి దగ్గర నాకంత చనువు లేదు. పైపెచ్చు వీడు చెప్పిన దానిని తల ఊపే మనస్తత్వమే ఆవిడది. ఒకవేళ ఆవిడ వేరుగా ఆలోచించినా తన మాటని ఎవరూ లెక్కచెయ్యరు. కనీసం ఈ పెళ్లి వాయిదా వెయ్యాలని నా ప్రయత్నం. ఇక మిగిలింది శారద. ఆ పిల్ల మనస్తత్వమే వేరుగా వుంది. ఈడుకి మించిన వ్యక్తులతోనే ఎక్కువగా మసులుకుంటుంది. కనీసం తనవరకూ తను ఆలోచించుకోగలదని నాకు నమ్మకం. తను కాదంటే బాబాయి తప్పకుండా వింటాడు. దాని మనసుకి ఇష్టంలేనిపని చచ్చినా చెయ్యడు. ఆ ధైర్యంతోనే ఆమెతోకూడా మాట్లాడాలని నిర్ణయించుకున్నాడు. కనీసం ప్రస్తుతానికి పెళ్లి వాయిదా వెయ్యగలిగితే ఆ తర్వాత వయసుతోపాటు మనసు వికసించిన పిల్ల తనకి కావసిందేమిటో తప్పక తెలుసుకోగలదు. ఇప్పుడు కొంచెం నిశ్చింత కలిగింది నాకు. ఇప్పటి పిల్లల్లో విషయగ్రహణ శక్తి, ఆలోచన ఎక్కువేగదా!

◆ ❖ ◆

''అమ్మాయ్ శారదా! కొంచెం మంచినీళ్లు తీసుకురా తల్లీ'' ఆ వంకతో అమ్మాయిని పిలిచాను. ఆఫీసునుండి రాగానే బయట పూలమొక్కల దగ్గర కుర్చీ వేసుకుంటూ.

''వస్తున్నా బాబాయ్! మంచినీళ్లు తెచ్చింది. స్కూలు బట్టలు మార్చి మామూలు గౌనులో చాలా చిన్నపిల్లలా వున్న శారదని చూస్తే జాలేసింది. ఈ పిచ్చిపిల్లకి అప్పుడే పెళ్లి. రేపీపాటికి తల్లికూడా అయిపోతుంది. జీవితమంటే ఏమిటోతెలియని పిల్లలకి పెళ్లిచేస్తే ఏం సుఖపడతారు? వాళ్ల కాళ్లమీద

# ప్రేమ హత్య



ఆమెరికాలో ఒక 80 సంవత్సరాల మామ్మగారు స్వయంగా భర్తని పిస్తోల్‌తో కాల్చి చంపింది. అసలు భర్త అంటే పంచప్రాణాలు పెట్టే ఈవిడ ఇలా ఎందుకు చేసిందో తెలుసా? భర్త అంతుపట్టని రోగంతో ఆస్పత్రిపాలై తెగ బాధపడుతుంటే చూడలేక, భర్తపైగల ప్రేమ, ఆప్యాయతతో చంపిందట ఆ వృద్ధురాలు. మరి ప్రేమ ముదిరినా కష్టమే కదండీ! ప్రేమించేవారి బాధ చూడలేంకదూ మనం!?

- అచ్యుతుని రాజ్యశ్రీ

వాళ్ళ నిలబడే ప్రయత్నం చేయాలనే ఆలోచనకూడా రాని పిల్లలు? అప్పుడే సంసార బంధాల్లోకి నెట్టేస్తే ప్రయోజనం ఏమిటి?

''బాబాయ్! కాఫీ'' శారద పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాను.

''బాగా చదువుతున్నావా? అమ్మా'' పలకరింపులో మొదటిప్రశ్న.

''బాగానే చదువుతున్నాను. మరి పరీక్షలు దగ్గరకొస్తున్నాయికదా!''

''అది సరేగానీ శారదా! వేసవి సెలవుల్లో నీకు పెళ్లిచేస్తారట. నీకు తెలుసా?'' అడిగాను.

''ఛీ! పో బాబాయ్'' సిగ్గుపడింది.

''నవ్వుతూ అనడంలేదమ్మా! కృష్ణప్రసాద్‌తో నీపెళ్లి అని నాన్నకూడా చెప్పారు. మరి నీకిష్టమేనా?''

ఇష్టమేనన్నట్టుగా తల ఊపింది.

''మరి చదువుకోవా''

''తాతయ్య ఇష్టం బాబాయి. ఆయన కాలేజీలో చేరమంటే చేరతాను. లేదంటే లేదు''

దీనికి కూడా అదే పిచ్చి. తాతయ్య తప్ప వేరే ఆలోచన లేదు. వీళ్లందర్నీ స్వంత మెదడుతో ఆలోచించకుండా తయారుచేసిన బాబాయినన్నాలి అసలు. తనుమాత్రం స్వయంకృషితో స్వశక్తిమీద పైకొచ్చాడు. వీళ్లందర్నీ తన నీడల్లా తయారుచేశాడు.

''ఇప్పుడే పెళ్లి చేసుకుంటే చదువుకోవడం కష్టంకదా! నువ్వింకా చిన్నపిల్లవి. బోలెడంత చదువుకోవాలి. పైకి రావాలి. ఒకవేళ నీకు చదువుకోవాలనుంటే తాతయ్యకు నేను చెపుతాను. చెప్పనా?''

''వద్దులే బాబాయ్! తాతయ్యకు కోపం వస్తుంది''

''తాతయ్యకు కోపం వస్తే ఏం. తర్వాత అదే పోతుందికదా. తాతయ్య నీమాట తప్పకుండా వింటాడు''

''నీకు తెలియదు బాబాయ్. తాతయ్యకి ఎదురుచెపితే ఆయన తట్టుకోలేడు''

నిజంగా ఇంత చిన్నపిల్లలో ఎంత ఆలోచన. ఎదుటివ్యక్తి బాధపడతాడని ఎంత లోతుగా ఆలోచిస్తోందో. కనీసం ఆ మాత్రం ఆలోచనాశక్తి వున్నందుకు ఆ పిల్లని చూస్తే ముచ్చటేసింది.

''తాతయ్యని ఎదిరించనక్కరలేదు. మెల్లగానే చెప్పు. ఇప్పుడే పెళ్లిచేసుకోనని. కొన్నిరోజులు పోయినాక నీకు ఏది మంచిది అని తోస్తే అది చెయ్యవచ్చు. కాకపోయినా పద్దెనిమిదేళ్లు లేకుండా పెళ్లి ఏమిటి చెప్పు. అంతవరకు ఆగమందాం? ఏం?'' నచ్చచెప్పబోయాను.

''చూడు బాబాయ్! పెళ్లి ఎప్పుడైనా చేసుకోవలసిందే కదా! అదేదో తాతయ్య చెప్పినవాళ్లనే చేసుకుంటే పోలా! కాకపోయినా, వేరేవాళ్లని చేసకుంటే ఇక్కడినుండి వెళ్లిపోవాలి. వాళ్లు ఇక్కడికి రారు. ప్రసాద్ అయితే ఇక్కడే వుంటాడు. తాతయ్యకూడా అతనైతే ఇక్కడే వుండనిస్తాడు''

''ఆడపిల్ల పెళ్లి అయితే అత్తవారింటికి వెళ్లవలసిందేకదా! అందులో తప్పేం వుంది'' సమర్థించాను.

''నిజమే. తాతయ్యని కాదని వేరేవాళ్లని పెళ్లిచేసుకుంటే నేను ఇక్కడినుండి వాళ్ల ఇంటికి వెళ్లాలి. ఎంత పెద్ద ఉద్యోగస్తుడైనా ఇన్ని సౌకర్యాలు అక్కడ వుంటాయని నమ్మకంలేదు. జీవితాంతం వండి వారుస్తూ చిన్న చిన్న ఇళ్లలో సర్దుకుంటూ, అబ్బో బోర్. నాకు ఏసీ లేకపోతే నిద్దరపట్టదు. కాలు కింద పెట్టకుండా కారులో వెళ్లాలంటే ఇంకెక్కడా కుదరదు కదా బాబాయ్. ఇక్కడిలాగా అక్కడ వంటమనిషి వుండదుకదా! ఇంత హాయిగా ఇక్కడ వుంటూ కష్టాలు కోరి తెచ్చుకోవడమెందుకు చెప్పు. అందుకే నాకీ పెళ్లి ఇష్టమే. దీనివలన నాకూ బాధ

వుండదు. తాతయ్యకీ తృప్తి. కాదంటావా?''

ఆ మాటలకి నా మతిపోయింది.

బాధ్యతలని అతి మామూలుగా స్వీకరించిన తరాన్ని చూశాను. వాటిని తెలివిగా తప్పించుకున్న వాళ్లనీ చూశాను. నిర్మొహమాటంగా బాధ్యతలను వదిలించుకునేవాళ్లనీ ఎరుగుదును. కానీ ఇలా ఇతరులమీద ఆధారపడి బతకాలనుకునేవాళ్లని ఇప్పుడే చూస్తున్నాను. తమ సుఖం తాము చూసుకోవడం అదొక రకం. కానీ ఇలా ఎదుటివాళ్లనుండి సుఖాలని ఆశించే వీళ్లా భావి భారత పౌరులు. ఎంతటి సుఖలాలస. కష్టపడకుండా ఫలితం అనుభవించాలని ఎంత ఆశ. ఇలాంటి వాళ్ల చేతుల్లో ఈ దేశం ఏమైపోతుంది. అసలు ఇదంతా తల్లిదండ్రులవల్లనే జరుగుతోందనిపిస్తోంది. ఒకరూ ఇద్దరూ పిల్లలయ్యేసరికి తాము పడ్డ కష్టాలు పిల్లలు పడకూడదని, వాళ్లకి కష్టం తెలియకుండా పెంచుతున్నారు. వీళ్ల శరీరాన్ని అసలు కష్టపెట్టడానికే ఇష్టపడడంలేదు. ఈ వాతావరణంలో నా పిల్లలు! ప్చ్! ఊహించలేకపోయాను. పిల్లలు ఎదుగుతున్నారుకానీ ఈ ఎదుగుదల నేమూహించనిది.

తెల్లారింది. బాబాయితో చెప్పాను. ''ఆఫీసుకి దగ్గరలో ఓ ఇల్లు ఖాళీగా వుందని తెలిసింది బాబాయి. రేపో ఎల్లుండో అడ్వాన్సు ఇచ్చి ఖాయం చేద్దామనుకుంటున్నాను''

అబద్ధమే అయినా ఆ ఇంటినుండి, ఆ వాతావరణంనుండి బయటపడతానన్న గొప్ప రిలీఫ్ కలిగింది.

◆ ❖ ◆

